క్లుప్తంగా

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని వినతి



మంత్రి జయరాంకు వినతి పత్రం ఇస్తున్న న్యాయవాదులు

ఆలూరు: న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి జయరాంకు న్యాయవాదులు గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా ప్రతి మధ్యంతర పిటిషన్‌లపై రూ.20 స్టాంపు వేయాలని నిర్ణయించడంతో కక్షిదారులు, న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

టీబీ డ్యాంకు తగ్గుతున్న ఇన్‌ఫ్లో

హొళగుంద: కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర జలాశయంలో ఇన్‌ఫ్లో తగ్గుముఖం పట్టింది. గురువారం ఇన్‌ఫ్లో 1,829 క్యూసెక్కులతో 23.5 టీఎంసీల (పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. ఈ నెల 8వ తేదీ వరకు ఇన్‌ఫ్లో జీరో ఉండగా డ్యాం ఎగువ భాగంలోని ఆగుంబే, శృంగేరి, తీర్థనహళ్లీ, చిక్కమంగళూరు, కొడుగు, వరనాడు, శివమొగ్గ తదితర ప్రాంతాల్లో వర్షాలు కురువడంతో 9వ తేదీ నుంచి ఇన్‌ఫ్లో మొదలైంది. గరిష్టంగా 7,720 క్యూసెక్కుల వరకు పెరిగి వర్షాలు తగ్గడంతో గురువారం నాటికి 1,829 క్యూసెక్కులకు తగ్గింది. 8,450 క్యూసెక్కుల నీటిని వివిధ కాలువలకు (ఔట్ ఫ్లో) వదులుతున్నారు. డ్యాంలో నీటిమట్టం 1601 అడుగులకు తగ్గింది. ఇక జిల్లాలో ఎల్లెల్సీ ఆంధ్రా కాలువ ప్రారంభం 250 కి.మీ వద్ద 699 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

తుగ్గలి: జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులంతా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ విజయకుమార్ సూచించారు. గురువారం రాతన జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఏయే పథకాల కింద ఇళ్లు మంజూరయ్యాయో వాటికి సంబంధించి నేమ్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు తవ్వుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో స్థలం మంజూరైన వారు ఇళ్లు నిర్మించుకోకపోతే అలాంటి వారి పట్టాలు రద్దు చేస్తామని చెప్పారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజేష్, సచివాలయ కన్వీనర్ సురేష్ వెంట ఉన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

చిప్పగిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జగనన్నకు చెబుదాం- స్పందన' కార్యక్రమానికి చిప్పగిరిలో విశేష స్పందన లభించింది. గురువారం స్థానిక గ్రామ సచివాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ ల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామని తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ బాలన్న, ఏఓ విజయలక్ష్మి, ఏఈ భవ్య, వెటర్నరీ డాక్టర్ ప్రసన్నాబాయ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి

ఎమ్మిగనూరుటౌన్: బాల్య వివాహాలు, వేధింపుల నిరోధానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పట్టణ ఎస్ఐ రమేష్‌బాబు, హ్యూమన్ రైట్స్ కమిటీ, రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ డివిజన్ అధ్యక్షుడు అజిత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం బాల్య వివాహాలు, బాలికలపై వేధింపుల నివారణపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికి బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన బాలికలు, 21 ఏళ్లు నిండిన యువకులు పెళ్లికి అర్హులని మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారని ఎస్ఐ వివరించారు. ప్రిన్సిపాల్ విజయరాణి, అధ్యాపకులు రవిప్రభాస్, హరి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

మద్దికెర: కంది, పప్పుశనగ పంటలు కాపాడుకునేందుకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏఓ రవి సూచించారు. గురువారం మద్దికెర, ఎం.అగ్రహారం పరిసరాలలో కంది, పప్పుశనగ పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ కందిలో శనగపచ్చ పురుగు, కాయ ఈగ, మారుగ మచ్చల పురుగు నివారణకు ప్రొఫెనోఫాస్‌తోపాటు సైపర్ మెత్రిన్ లీటర్ నీటిలో 2 మి.లీ లేదా యమామెక్టిన్ బెంజాయేట్, నవల్యూరాన్ లీటర్ నీటిలో 1 మి.లీ ప్లితోరా కలిపి పిచికారీ చేయాలన్నారు. లేదా ప్రొఫెనోఫాస్, సైపర్మెత్రిన్ 2 మి.లీ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ మందులతో పాటు వేపనూనె 5 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే పురుగులను నివారించవచ్చన్నారు. వీఏఏలు జాకీర్, ఆనంద్ ఉన్నారు.



సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు నారాయణ స్వామి



చిగిళిలో సంక్షేమ బోర్డును అవిష్కరిస్తున్న సర్పంచ్ జయమ్మ



జొన్నగిరిలో సంక్షేమ వివరాల బోర్డును ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హెచ్. కైరవాడిలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చిట్యాల బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు

పత్తికొండటౌన్: పేదలకు మేలు జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. పత్తికొండ పట్టణంలోని గ్రామ సచివాలయం–5 పరిధిలో గురువారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పార్టీ నాయకులతో కలసి బ్రహ్మయ్య కొట్టాల కాలనీలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎవరి సిఫారసులు లేకుండా, మధ్య దళారుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కుల, మతాలు, పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం కృషిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ పల్లె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, పత్తికొండ సర్పంచ్ కొమ్ము దీపిక పార్టీ నాయకులు శ్రీరంగడు, కారం నాగరాజు, లలితా రామచంద్ర, పక్కీరప్ప, కొమ్ము నెట్టేకల్లు, మస్తాన్‌వలి, బాషా పాల్గొన్నారు.

హాలహర్వి: ఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిద్దామని పార్టీ నాయకుడు గుమ్మనూరు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండలంలోని జె.హొసళ్లి, గూళ్యం సచివాలయం–3 పరిధిలోని గ్రామాల్లో 'ఏపీకి సీఎం జగనే మళ్లీ ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. జె.హొసళ్లి గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు రూ.12,91,63,956 మొత్తం అందించినట్లు వివరించారు. నాలుగు సంవత్సరాల పరిపాలనలో సీఎం వైఎస్ జగన్ మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చారని గుర్తుచేశారు. అనంతరం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీఓ ఆంతోని, నాయకులు పరశురాం, శ్రీనివాసులు, రంజిత్, బసవరాజు, బజారప్ప తదితరులు పాల్గొన్నారు.



బాపురంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుమ్మనూరులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ పి.లక్ష్మిదేవి

ఆస్పరి: 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చిగిళి సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ జయమ్మ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ సూర్యనరసింహారెడ్డి మాట్లాడుతూ చిగిళి సచివాలయం పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.20.70 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. నాయకులు రాధాకృష్ణ, నబీ, మూలింటి రాఘవేంద్ర, కట్టెల గోవర్ధన, బసవరాజు ఆవిష్కరించారు.

తుగ్గలి: మండల పరిధిలోని జొన్నగిరి – 1, 2 సచివాలయాల పరిధిలో గురువారం సచివాలయ మండల అధ్యక్షులు నాగేష్, హనుమంతు ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ వివరాల బోర్డును ప్రదర్శించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈఓఆర్డీ తిరుపాల్, పంచాయతీ కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: సంక్షేమ పాలన సాగిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ రెడ్డి కోరారు. గురువారం పెరవలి గ్రామ సచివాలయంలో సంక్షేమ వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ మల్లికార్జున, ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండల పరిధిలోని హెచ్. కైరవాడి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును అధికారులతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం–1 పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.17.63 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. ఈఓఆర్డీ నాగేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు శీను, పులికొండ, మోహన్‌రెడ్డి, సుందరాజు, అధికారులు పాల్గొన్నారు.



పత్తికొండలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

కృష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో గురువారం సాయంత్రం 'ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనే మళ్లీ ఎందుకు కావాలి' ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు, సొసైటీ చైర్మన్లు సుధాకర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డితో కలిసి ప్రారంభించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరించి బస్టాండ్ సమీపంలో పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామ సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు రూ.18.5 కోట్లు అందించినట్లు వివరించారు. పార్టీ నాయకులు మాధవరావు, లక్ష్మీకాంతరెడ్డి, చిన్న మాదన్న, రాముడు తదితరులు పాల్గొన్నారు.

నందవరం: మండల పరిధిలోని బాపురం సచివాలయం–2లో జేసీఎస్ కన్వీనర్ చాంద్‌బాషా, సర్పంచ్ విరుపాక్షి రెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాపురం గ్రామ సచివాలయం –2లో 'సంక్షేమం, అభివృద్ధి వివరాల బోర్డు'ను సర్పంచ్ మునెమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. బాపురం గ్రామ సచివాలయం–2 పరిధిలో నాలుగున్నరేళ్లలో వివిధ పథకాల ద్వారా రూ.13.82 కోట్లు అందించినట్లు వివరించారు. ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు నరహరిరెడ్డి, ఈరన్న, నరసనాజు, తిమ్మప్ప పాల్గొన్నారు.

చిప్పగిరి: మండలంలోని గుమ్మనూరు గ్రామంలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం సంక్షేమ వివరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ జూటూరు హేమలత, కన్వీనర్ మారయ్య, ఈఓపీఆర్డీ బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: మండలంలోని హులేబీడు గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణ స్వామి, ఎంపీపీ రంగమ్మ, సర్పంచ్ మంజమ్మ హాజరయ్యారు సచివాలయం ఆవరణలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేశారు. మండల సచివాలయ కన్వీనర్ ఈరన్న, నాయకులు సుమతి, రాజశేఖర్, మోదీన్ మల్లి, మురళి, వరుణ్ తదితరులు ఉన్నారు.

రంగనాథుడికి ప్రత్యేక పూజలు

మద్దికెర: పెరవలి గ్రామంలో వెలసిన శ్రీరంగనాథ స్వామివారిని, మద్దికెరలోని మద్దమాంబ అమ్మవారిని దేవదాయ ధర్మదాయ శాఖ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రామచంద్రమోహన్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులకు చైర్మన్ దస్తగిరిగౌడ్ సాదరంగా ఆహ్వానం పలికి శాలువా కప్పి, స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించి ప్రసాదాలు అందజేశారు. ఈయనతో పాటు డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి ఉన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రామచంద్రమోహన్

వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

నందవరం: ప్రతి వర్షపు చినుకును ఒడిసి పట్టాలని ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో వృథానీరు భూమిలో ఇంకిపోవడానికి ఇంకుడు గుంతల ఏర్పాటు కోసం ఉపాధి అధికారులతో కలసి స్థల పరిశీలన చేశారు. గ్రామంలో డ్రైయినేజీలు, కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి వృథాను అరికట్టాలని, వర్షపు నీరు భూమిలో ఇంకిపోయే విధంగా ఇంకుడు గుంతలు తవ్వించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామంలో 25 డ్రైయినేజీల ద్వారా నీరు వృథాగా పోతోందని, వెంటనే ఇంకుడు గుంతలు తవ్వించాలన్నారు. టీఏలు రాజు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

అసాంఘిక చర్యలను అరికట్టండి

ఆలూరు: అసాంఘిక కార్యకలాపాలను అరికట్టి పల్లెల్లో శాంతిభద్రతలు నెలకొల్పాలని సీఐ బి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. దేవనకొండ పోలీసు స్టేషన్‌ను ఆయన గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. దేవనకొండ పోలీసుస్టేషన్‌ను జిల్లా ఉన్నతాధికారులు గురువారం నుంచి ఆలూరు పోలీసు సర్కిల్ కార్యాలయం పరిధిలో విలీనం చేశారన్నారు. స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని, ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలన్నారు. మట్కా, నాటుసారా, అక్రమ మద్యం తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పరామర్శ

వెల్దుర్తి(కృష్ణగిరి): వైఎస్సార్‌సీపీ వెల్దుర్తి మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి బుధవారం రాత్రి అస్వస్థతకు గురయ్యాడు. పత్తికొండలో సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించిన సమావేశంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో కోడుమూరు వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా బీపీ పెరిగిపోయి, గుండె వేగం తగ్గడంతో వెంటనే కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కృష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అలాగే గుండెనొప్పితో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణగిరి మండలం కటారుకొండకు చెందిన నాయకులు లక్ష్మన్న, ఆగవేళికి చెందిన పెద్ద ఎల్లయ్యగౌడ్‌లను ఎమ్మెల్యే పరామర్శించారు.



బొమ్మన రవిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ప్రదీప్‌కుమార్ రెడ్డి

వైఎస్సార్‌సీపీతో గ్రామ స్వరాజ్యం





అమకతాడులో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, సీసీ రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కృష్ణగిరి: సంక్షేమ పాలన సాగిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో రూ.94 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లతోపాటు గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రహదారులను గురువారం ఆమె ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి, సర్పంచ్ బోయ సర్వేశ్వరి, ఎంపీటీసీ చాకలి ఎల్లమ్మ, వ్యవసాయ సలహా మండల జిల్లా అధ్యక్షుడు బెల్లం మహేశ్వరరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగనన్నే అన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో రాజకీయ పార్టీలు, కులమతాలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. అమకతాడు పంచాయతీలోనే రూ.2 కోట్లతో ప్రభుత్వ భవనాలు, సీసీ రహదారులు ఏర్పాటు చేశామని, మరో కోటి రుపాయలతో నాడు–నేడు కింద పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. గత టీడీపీ పాలనలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారి కుటుంబాలను పూర్తిగా విస్మరించారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వంలో ఆత్మహత్యకు పాల్పడినవారితోపాటు ఈ నాలుగున్నరేళ్లగా అనివార్య కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడిన ప్రతి రైతు కుటుంబానికి రూ.7లక్షల సాయం అందించామన్నారు.

కంబాలపాడు– కోయిలకొండ రహదారికి రూ.3 కోట్లు మంజూరు

కంబాలపాడు గ్రామం నుంచి కోయిలకొండ గ్రామం వరకు బీటీ రహదారితోపాటు వాగులో బ్రిడ్జి ఏర్పాటుకు రూ.3 కోట్లు నిధులు మంజూరైనట్లు జీఓ వచ్చిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. గత ప్రభుత్వం ఈ రహదారి పనులు ప్రారంభించి తర్వాత నిలిపివేసిందన్నారు. ఈ రహదారిలో ప్రయాణం ఇబ్బందిగా ఉందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి నిధులు మంజూరుచేశారన్నారు. త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఏఓ వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ వహీద్ సాహెబ్, వైద్యులు ప్రదీప్, పార్టీ మండల కన్వీనర్ వెంకటరాముడు, నాయకులు బ్రహ్మానందరెడ్డి, మాధవరావు, కృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, బాలమిన్నెల్ల, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పనుల గుర్తింపు పక్కాగా ఉండాలి

ఎమ్మిగనూరురూరల్: ఉపాధి పనుల గుర్తింపు, పనుల కొలతలపై పక్కా ప్రణాళిక ఉండాలని జిల్లా డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని బనవాసి ఫారంలోని జీవనోపాధుల శిక్షణ కేంద్రంలో ఉపాధి హామీ పనులపై గ్రామ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులను గుర్తించినప్పుడు వాటి కొలతలు ఎలా ఇవ్వాలి, ఏ పనికి ఎంత ఇవ్వాలనేది పక్కాగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం ఇస్తున్న కొలతల కంటే ఇక నుంచి పక్కాగా ఉండాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో కూలీలకు పనులపై అవగాహన కల్పించి, వారికి మంచి కూలీ అందేలా చూడాలన్నారు. ఏపీడీ కృష్ణమోహన్, కోర్సు డైరెక్టర్ సుజాత, క్లస్టర్ ఏపీడీ అల్లీపీరా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి

పోలింగ్ కేంద్రాల్లో లోపాలు ఉండరాదు

ఎమ్మిగనూరురూరల్: వచ్చే ఎన్నికల నోటిఫికేషన్ నాటికి పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తహసీల్దార్ ఆంజనేయులు ఆదేశించారు. ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల ఎలక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏమైనా సమస్యలున్నాయా? ప్రజలకు ఏమైనా ఇబ్బందులున్నాయా అనే అంశాలను ముందుగా గుర్తించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలున్నట్లు గుర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పైఅధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తహసీల్దార్లు వేణుగోపాల్, నిత్యానంద్, ఎన్నికల డీటీ గురురాజరావు, ఎలక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

టౌన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి

ఎమ్మిగనూరుటౌన్: టౌన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తామని డైరెక్టర్లు పేర్కొన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం టౌన్ బ్యాంక్ ఆవరణలో డైరెక్టర్ వడ్డె రంగన్న సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు అభివృద్ధికి పాలకవర్గం, సిబ్బందితో సమష్టిగా కృషి చేస్తామని, ఖాతాదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. సీఈఓ గంగాధర్, డైరెక్టర్లు సయ్యద్‌చాంద్, మహానందయ్య, రజాక్, తట్టెబుడ్డప్ప, పల్లవి, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

మద్దికెర: రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అమలు చేస్తున్న ఇంటింటి సహకారం పథకం సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు సుబ్బయ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని బురుజుల గ్రామంలో సహకార సంఘంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు, రైతుల సౌకర్యార్థం ఇంటింటి సహకార పథకం ద్వారా జీరో ఖాతా ప్రారంభించడంతో పాటు ఖాతాదారునికి ఏడాది పాటు ప్రధానమంత్రి బీమా యోజన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

హాలహర్వి: వ్యవసాయ కూలీలు వలస వెళ్లకుండా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ శ్రీనివాసులు సూచించారు. మండలంలోని విరుపాపురం, చింతకుంట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన గురువారం పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణాలకు ఎవరూ వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 50 అదనపు పనిదినాలు కల్పిస్తుందని, గిట్టుబాటు వేతనం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య వెంట ఉన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలి

పత్తికొండ టౌన్: అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు సాలురంగడు, ఇర్ఫాన్ తదితరులు విజ్ఞప్తి చేశారు. గురువారం పత్తికొండలో ఎమ్మెల్యే శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

ఎమ్మిగనూరుటౌన్: పంట దిగుబడులు విక్రయించేందుకు వచ్చే రైతులకు నష్టం వాటిల్లకుండా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని వేరుశనగ ట్రేడర్లకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్యదర్శి మాధవకృష్ణారెడ్డి, ట్రేడర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం యార్డుకు వస్తున్న వేరుశనగ దిగుబడులకు సరైన ధర నిర్ణయించి రైతులకు మేలు చేకూర్చేలా చూడాలని కోరారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఇటీవల దొంగతనాలు జరుగుతున్నాయని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని కార్యదర్శికి ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కూరగాయల హోల్‌సేల్ మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించారు. కూరగాయల మార్కెట్‌కు ప్రత్యేక ద్వారం ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఉండదని యార్డులోని కొనుగోలుదారులు పేర్కొనడంతో గోదాములతో పాటు, ద్వారం మార్గాన్ని ఎమ్మెల్యే పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. యార్డు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

హొళగుంద: మండలంలో ఖాళీగా ఉన్న రెండు వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సుహాసినమ్మ గురువారం ఒక ప్రకటనలో కోరారు. హొళగుంద–2 సచివాలయంలో ఒకటి, గజ్జహళ్లి సచివాలయంలో 1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, 21న పరిశీలన, 23న ఇంటర్వ్యూ, 25న ఎంపికైన వలంటీర్ల వివరాలు వెల్లడి, 28న శిక్షణా తరగతులు. 30న విధుల్లో చేరాల్సి ఉంటుందని వెల్లడించారు.

నేడు నగరడోణలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

చిప్పగిరి: మండలంలోని నగరడోణ గ్రామంలో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జూటూరు మారయ్య గురువారం తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో మంత్రి గుమ్మనూరు జయరాం పాల్గొంటారని తెలిపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆస్పరి: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ విశ్వనాథరెడ్డి తెలిపారు. స్కూల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'ప్రజాస్వామ్యంలో ఓటు విలువ' అలాగే 6, 7వ తగరతి విద్యార్థులకు 'సమాజంలో గ్రంథాలయాల పాత్ర' అనే అంశంపై వ్యాసరచన, చిత్ర లేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. హెచ్ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు వెంకన్న, జైపాల్, బాలరాజు, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండు అభివృద్ధికి భూమిపూజ

ఆలూరు: స్థానిక బస్టాండులో రూ.33.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. జిల్లా రీజనల్ మేనేజర్ రమణ, ఆదోని డిపో మేనేజర్ రఫీ, ఎంపీపీ రంగమ్మ, కన్వీనర్ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.